క్లుప్తంగా


గాయత్రీ ధ్యానమందిరంలో చండీయాగం



చండీయాగంలో పాల్గొన్న భక్తులు

రాజాం సిటీ: పట్టణ పరిధి గాయత్రీకాలనీలోని గాయత్రీ ధ్యానమందిరంలో మంగళవారం చండీ యా గం నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సప్తశతి ముగింపు సందర్భంగా పురోహితులు జాడ శ్రీరామశర్మ, రంప సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరామర్శ



వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్,తదితరులు

రేగిడి: మండలంలోని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేశ్వరరావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మంగళవారం లక్ష్మీపురం గ్రామం వెళ్లి సర్పంచ్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్‌మోహనరావు, సంకిలి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెంబూరు గోపాలకృష్ణ, ఎంపీటీసీ ఎర్నేన అప్పలనాయుడు, అప్పాపురం, వన్నలి, ఆడవరం సర్పంచ్‌లు కరణం శ్రీనివాసరావు, గార రమణ, మొయ్యి కృష్ణమూర్తినాయుడు, ఉపసర్పంచ్ బాలి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ ముంజేటి కిశోర్, మొయ్యి రామారావు, రాము యాదవ్ ఉన్నారు.

సబ్ జైలు సందర్శన



ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

బొబ్బిలి: పట్టణంలోని సబ్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత మంగళవారం సందర్శించారు. సబ్ జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను,వార్డులను, వంటగదిని పరిశీలించారు. సబ్ జైలులో ని ఖైదీల వివరాలను జైలు అధికారి పాత్రోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు న్యాయ అవగాహన కల్పించారు. పలు చట్టాలపై చైతన్యం చేసేలా ప్రసంగించారు. ఖైదీల పట్ల సిబ్బంది కానీ తోటి ఖైదీలు కానీ వివక్ష చూపించరాదన్నారు. దీనికి సంబంధించిన సుప్రీం కోర్టు తీర్పులను ఉటంకించారు.ఎవరైనా వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఖైదీలు నేర ప్రవృత్తిని వీడాలన్నారు. జడ్జి వెంట న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ తదితరులున్నారు.

‘ఏదయా మీదయా మా మీద లేదు’



యాతవీధిలో బాణాలు పట్టుకుని పాటలు పాడుతున్న చిన్నారులు

రాజాం: పట్టణంలోని హరిజనవీధి, యాత వీధి, మెంటిపేట ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో జీఎంఆర్ వీఎఫ్ ఆధ్వర్యంలో దసరా సంబరాలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు దసరా ప్రాముఖ్యతను తెలియజేలా, పూర్వకాలం నాటి సంప్రదాయాలను, సరదాలను గుర్తు చేసేందుకు బాణాల పండగ కార్యక్రమాన్ని నిర్వహించామని జీఎంఆర్ వీఎఫ్ జీఎం కె.జయకు మార్, వై.సాయికిశోర్ తెలిపారు. విద్యార్థులు బాణాలు చేతపట్టుకుని తంగెడు పత్రిని వాటిలో నింపి ‘ఏదయా మీదయా మా మీద లేదు’ ‘సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు’, ‘చదువుల తల్లిని కొలిచెదము’, అంటూ తదితర పాటలు పాడుతూ వీధుల్లో సందడి చేశారు. జీఎంఆర్ వీఎఫ్ ప్రతినిధులు ఎల్.రాజు, డి.వాసు, పి.గోవింద, జి.కన్నాజీ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

● మాజీ ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి: డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి,తదితరులు

బొబ్బిలి: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి, అఘాయిత్యాలకు గురవుతున్న, నష్టపోతున్న, తప్పుడు కేసులకు బలవుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు న్యాయం చేసేందుకే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను రూపొందించారని చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. ప్రత్యేకించి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించడం, వారిని అరెస్టు చేయించి వేధించడం చేస్తున్నారన్నారు. ఇలాంటి బాధితులకు స్వాంతన కలిగించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. కూటమి గూండాల నుంచి కాపాడేందుకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్‌లో తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసుకోవచ్చని చెప్పారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులు, నాయకులపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక చర్యలు ఉంటాయని, వారిని కోర్టు ముందు దోషిగా నిలబెట్టి చట్ట ప్రకారం శిక్షించడం తప్పదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఇంటి గోపాల రావు, ఎస్.వి.మురళీకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదరరావు, న్యాయవాది రుంకాన ప్రసాద రావు, మున్సి పల్ కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్, అల్లు త్రినాథ, బాడంగి మండల వైఎస్సార్‌సీపీ కార్యదర్శి తెర్లి శ్రీనివాసరావు, నాయకులు రాజశేఖర్, తేలు తిరుపతి, వాసు పాల్గొన్నారు.

బాధితుల కోసమే డిజిటల్ బుక్

రాజాం: రాష్ట్రంలో టీడీపీ కూటమి చేతిలో అరాచకాలకు, అన్యాయాలకు గురవుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, బాధిత ప్రజలకు వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు తెలిపారు. రాజాం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. పార్టీ నాయకులు దూబ గోపాలం, ఆసపు సూర్యం, శేఖర్, బి.సూర్యనారాయణ, పిట్టా జగదీష్, కోరాడ రామినాయుడు, వివేకానందరావు, తదితరులు పాల్గొన్నారు.



రాజాం: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు,తదితరులు

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



బొబ్బిలి: బొబ్బిలిలోని వేణు గోపాలస్వామి ఆలయంలో దుర్గామాతగా రాజ్యలక్ష్మీ దేవి



బొబ్బిలిరూరల్: కృష్ణాపురంలో దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



సంతకవిటి: మామిడిపల్లిలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



రాజాం: రాజాం పట్టణంలోని గాయత్రీ ఆలయంలో కుంకుమ పూజలు



శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిదో రోజు మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లోని అమ్మవార్ల ఆలయాల్లో, దుర్గాదేవి మంటపాల్లో మహిళలు కుంకుమ పూజలు చేశారు. పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తెర్లాం: ఎస్.బూర్జవలసలో పూజలు చేస్తున్న భక్తులు




బాడంగి: బాడంగి శివాలయంలో అమ్మవారికి పూజలుచేస్తున్న భక్తులు



బాడంగి: బాడంగిలో భవానీ భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం

వేణు దంపతులకు ఘనస్వాగతం



శంబంగి వేణు దంపతులకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకట చిన అప్పలనాయుడు, తదితరులు

బొబ్బిలి: మాజీఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడి సోదరుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ శంబంగి లక్ష్మి కెనడా,అమెరికా దేశాల పర్యటన అనంతరం మంగళవారం స్వదేశానికి వచ్చిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికారు. సుమారు రెండు నెలల అనంతరం బొబ్బిలి వచ్చిన వారికి ఎయిర్ పోర్టు వద్ద, జిల్లా కేంద్రంలోనూ, రామభద్రపురం, స్థానిక ఫ్లైఓవర్ ప్రాంతాల్లో అభిమానులు ఎదురేగి పూల దండలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. జై శంబంగి సోదరులంటూ నినాదాలు చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు,పార్టీ నాయకులు వేణుగోపాలనాయుడు దంపతులకు స్వీట్లు తినిపించి ఆహ్వానించారు.


కూలేందుకు సిద్ధంగా...



శిథిలావస్థలో వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయం

బొబ్బిలి: పట్టణంలోని ఏఎంసీ యార్డులో దశాబ్దాల క్రితం నిర్మించిన రైతుల విశ్రాంతి భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇందులోనే కొన్నేళ్లుగా వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని కూలిపోయే దశలో ఉంది. ఈ కార్యాలయంలో ఏడీ పేషీతో పాటు సిబ్బంది ఉండే గదులు కూడా వర్షం వస్తే కారిపోతున్నాయి. శ్లాబు పెచ్చులూడి రాలుతుండడం, గోడలకు బీటలు వారడంతో భవనం ఏ క్షణాన భవనం కూలిపోతుందోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అయినా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయానికి మరో చోట భవనం కేటాయించాలని సిబ్బంది కోరుతున్నారు.

తెర్లాంలో మెగా వైద్య శిబిరం



తెర్లాం: మెగా వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

తెర్లాం: స్థానిక వాసవీ కల్యాణ మంటపంలో జిల్లా కేంద్రం విజయనగరానికి చెందిన శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ అక్కేన శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన సుమారు 220మందికి శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహణకు స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు కందుల శ్రీనివాసరావు, వరదా నాగేశ్వరరావు సహాయ సహకారాలు అందించారు. బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

నేడు రుషింగిలో..

వంగర: మండలంలోని రుషింగి గ్రామంలో బుధవారం మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సుప్రీం కోర్టు న్యాయవాది, శంశాక్‌రావు చారిటబల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలకల రాజగోపాలరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో సాధారణ, ఆర్థో, గైనిక్, ఇతర సమస్యలకు సంబంధించి స్పెషలిస్ట్ వైద్యులు వైద్యపరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయనున్నామని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఘనంగా గ్రామదేవతల పండగ



సంతకవిటి: వాసుదేవపట్నంలో అమ్మవారి గుడికి వెళుతున్న గ్రామస్తులు



రేగిడి: వన్నలిలో అసిరితల్లి అమ్మవారి గుడి వద్ద భక్తుల రద్దీ



రాజాం సిటీ: పొనుగుటివలసలో వనం గుడికి ఊరేగింపుగా బయలుదేరిన అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

సంతకవిటి: మండలంలోని వాసుదేవపట్నం, జావాం, శ్రీహరినాయుడుపేట గ్రామాల్లో అసిరితల్లి వారాల పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ,చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

☛ రేగిడి: మండలంలోని వన్నలి గ్రామంలో అసిరితల్లి అమ్మవారి పండగ, కందిశలో సోమాలమ్మ, మరిడమ్మ, పాదాలమ్మ గ్రామ దేవతల పండగను ఆయా గ్రామాల ప్రజలు మంగళవారం నిర్వహించారు. కందిశలో 16 ఏళ్ల తర్వాత పండగ నిర్వహించడంలో అన్ని వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద ఎత్తున ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

☛ రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలసలో అసిరితల్లి అమ్మవారి పండగను మంగళవారం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారి వనం గుడికి గ్రామస్తులు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు.

మరమ్మతులు చేసేదెప్పుడో..?




ఇటీవల కూలిన వంతెన

సంతకవిటి: మండలంలోని మాదవరాయపురం వద్ద సాయన్నగెడ్డపై ఉన్న వంతెన ఇటీవల కూలిపోవడంతో చుట్టు పక్క గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెన శ్లాబ్ సగ భాగం కూలిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ మార్గంలో ఇది వరకు ప్రయాణించే గ్రామాల ప్రజలు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. త్వరగా వంతెనకు మరమ్మతులు చేపట్టాలని మాదవరాయపురంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సమస్యను ఆర్ అండ్‌బి ఏఈ సతీష్ వద్ద సాక్షి ప్రస్తావించగా వంతెన మరమ్మతులకు రూ.10.75 లక్షలు మంజూరయ్యాయని, టెండర్ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నీటమునిగిన పంటలు



రామభద్రపురంలో నీటి మునిగిన పత్తి పంట



రామభద్రపురంలో చిక్కుడు పంటలో నిలిచిన వరద నీరు



తారాపురంలో నీట మునిగిన వరి పంట



తారాపురంలో వాగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అజు రఫీజాన్

రామభద్రపురం: మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు నీటిపాలయ్యాయి. లోతట్టు భూముల్లో పత్తి,వరి,కూరగాయ పంటలు నీటమునగడంతో, పంటలు దెబ్బతింటాయేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రామభద్రపురంలోని శ్రీరామ్‌నగర్ కాలనీని వరద నీరు ముంచెత్తింది. ఎగువన ఉన్న పంట పొలాలు, తోటల నుంచి వచ్చిన వరదతో కాలనీలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.తారాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి గ్రామం మధ్యలో ఉన్న వాగు నీరు రావడంతో ఇళ్లల్లోకి నీరు చేరింది. తహసీల్దార్ అజురఫీజాన్ తారాపురం ఎస్సీ కాలనీలో నీటి మునిగిన ఇళ్లను మంగళవారం పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు నివేదికలు పంపంచి అక్కడి వాగుకు రిటర్నింగ్ వాల్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.


కూటమి ప్రభుత్వం అన్నింటా విఫలం

రామభద్రపురం: టీడీపీ కూటమి ప్రభుత్వం అన్నింటా విఫలమైందని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు విమర్శించారు. కెనడా విహార యాత్ర ముగించుకుని మంగళవారం బొబ్బిలి వచ్చిన వేణుగోపాలనాయుడు,బొబ్బిలి ఎంపీపీ లక్ష్మి దంపతులను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావుతో పాటు పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఎన్నికల హామీలను నెరవేర్చ కుండా చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వైఎస్సార్‌సీపీ కార్యకర్త లంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల వారిని మోసం చేసిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే గుంతలు లేని రోడ్లను చూస్తారని ఎన్నికల సమయంలో కూటమి నేతలు చెప్పారని,గ్రామీణ ప్రాంత రోడ్ల గుంతల్లో ఎక్కడా తట్టెడు మట్టి వేసిన పాపానపో లేదని విమర్శించారు. మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనా యుడు, వైఎస్సార్‌సీపీ మండల యూత్ విభాగం అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, పార్టీ మండల ఉపాధ్యాక్షుడు డర్రు పైడిరాజు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిర్ల చంద్రశేఖర్,పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్ మరిపి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు కనిమెరక అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసరావు

రాజాం: రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడుకు తెనాలి బదిలీ అయ్యింది. ఆయన స్థానంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ కె.శ్రీనివాసరావు ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నట్లు కార్యాలయ వర్గాలు మంగళవారం తెలిపాయి. మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని ఈసందర్భంగా శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.


అధ్వానంగా..



బురదమయమైన ఎంఎల్‌ఎస్ కేంద్ర ప్రాంగణం

రాజాం: పట్టణంలోని వస్త్రపురికాలనీ సమీపంలో ఉన్న రాజాం, సంతకవిటి మండలా లకు చెందిన పౌరసరఫరాల ఎంఎల్‌ఎస్ పంపిణీ కేంద్రం వద్ద ప్రాంగణమంతా అధ్వానంగా తయారైంది. ఈరెండు మండలాలకు చెందిన రేషన్ డిపోలకు ఇక్కడి నుంచే సరుకులను ట్రాక్టర్లు, లారీల ద్వారా సరఫరా చేస్తుంటారు. చినుకుపడితే చాలు ఇక్కడ రోడ్డు, ప్రాంగణం అంతా దమ్ముమడిలా తయారువుతుంటుంది. దీంతో డీలర్లు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి ప్రాంగణంలో సిమెంట్ ఫ్లోరింగ్ చేయడంతో పాటు రోడ్డు నిర్మించాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు.

• హడలెత్తిస్తున్న శునకాలు



సంతకవిటి బస్టాండ్ సమీపంలో గుంపులుగా కుక్కలు

సంతకవిటి: మండల కేంద్రంలో కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువైపోతోంది. కుక్కలు గుంపులు గుంపు లుగా రోడ్లపై, వీధుల్లో స్వైరవిహారం చేస్తూ ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. హైస్కూల్ క్రీడా మైదానం వద్ద, బస్టాండ్ వద్ద వీటి బెడద ఎక్కువగా ఉంది. పాదచారులు, ద్విచక్రవాహన చోదకుల వెంట పడి గాయప రుస్తున్నాయి. కుక్కల గుంపులను చూసి ప్రజలు హడలిపోతున్నారు. భయం భయంగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. ఒంటరిగా కనిపించే వారిపై దాడికి దిగుతున్నాయి. ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండడంతో వాహనచోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. మండల కేంద్రంలోని చికెన్ దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను సంతకవిటి– మందరాడ ప్రధాన రహదారి, గరికిపాడు రోడ్డులో పారబోస్తుండడంతో వాటిని తింటున్న కుక్కలు ఇలా రోడ్ల మీదకు వచ్చి ప్రజలను గాయపరుస్తున్నాయి. చికెన్ వ్యర్థాలకు కుక్కలతో పాటు నక్కలు కూడా అలవాటు పడ్డాయి. ఇటీవల నక్కలు కూడా రోడ్లపై సంచరిస్తున్నాయి. సంతకవిటి పరిసరాల్లో మనుసులపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.